ప్రజాశక్తి
శనివారం 12 అక్టోబర్ 2024 8 పేజీలు
ప్రకాశం బాపట్ల





భారంగా పైపుల ధరలు

- ప్రభుత్వం నుంచి అందని భరోసా
- ఆర్థికంగా రైతుల ఇబ్బందులు



పొలాల్లో వైసిన పైపులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రైతన్నలకు పంటల సాగు పెను భారమవుతోంది. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో నీటి కోసం ఆగచాట్లు పడుతున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి తడుపుతున్నారు. కాల్వల్లో ఉన్న అరకొర జలాలు పంటలకు మళ్లించుకునేందుకు పైపులకు ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వం పొలాలకు 9 గంటలకు బదులు 7 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తుండటం, సాగునీటి కొరత వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

భారంగా మారిన పైపుల ధరలు..

బోర్ల నుంచి పంటలకు నీరు మళ్లించేందుకు రైతులు పైపులు వాడుతుంటారు. కేజీల ప్రకారం వాటిని విక్రయిస్తుంటారు. గతంలో కేజీ రూ.60లకు అమ్మేవారు. ప్రస్తుతం వాటికి డిమాండు ఉండటంతో కేజీ రూ.110, రూ.130 ప్రకారం విక్రయిస్తున్నారు. దూరం బట్టి రైతులు వందల కేజీలు కొనుగోలు చేస్తుంటారు. రైతు 200 కేజీల పైపు కొనుగోలు చేయాలంటే గతంలో రూ.12 వేలు వెచ్చించేవారు. ఇప్పుడు రూ.26 వేల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోంది. గత ధరతో పోలిస్తే అదనంగా రూ.14 వేలు భారం పడుతోంది.

పైపులను బాడుగకు ఇచ్చే వ్యాపారులు కూడా ▶ 2లో

ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నవరాత్రుల పర్వదినాలు ప్రతి ఇంట సుఖసంతోషాలు అందించాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ఆకాంక్షించారు. విజయదశమి స్ఫూర్తితో మీరు చేసే మంచి పనులన్నింటిలో విజయం కలగాలని ఆశిస్తూ ప్రకాశం జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

ధరల దసరా..!

- పండగల సమయంలో సలసల కాగుతున్న నూనె ధరలు
- నింగినంటిన కూరగాయలు ధరలు
- సెంచరీ దాటిన బీన్స్ ధర
- ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం
- రైతుబజార్లలో తగ్గింపు ధరలతో విక్రయ కేంద్రాలు ఏర్పాటు





'ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్లు లేదు..' అన్నట్లు ప్రస్తుతం నిత్యావసరాల పరిస్థితి ఉంది. కూరగాయల ధరలు కొండెక్కాయి. కిలో బీన్స్ ధర సెంచరీ దాటిపోయింది. నూనె ధరలు ఆమాంతం పెరిగిపోయాయి. పండుగ సమయంలో నూనెల ధరలు పెరగటంతో జనాల బాధలు వర్ణనాతీతం. అదుపు లేకుండా పెరుగుతున్న ధరలతో ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నాయి. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నూనెల విక్రయాలు, ఉల్లిపాయలు, టమోటాలను విక్రయించేందుకు రైతు బజార్‌లలో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయటం కొంత ఊరటనిచ్చే అంశం. పెరుగుతున్న ధరలపై ప్రత్యేక కథనం...

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


జిల్లాలో కూరగాయల ధరలకు రెక్కలొక్కాయి. ఏ కూరగాయ కొనాలన్న రూ.50 పైమాటే కావటంలో జనం ఇబ్బందులు పడుతున్నారు. గతంలో రూ.20లు ఉన్న టమోటా ధర ప్రస్తుతం 50-60కు చేరింది. గతంలో రూ.50 ఉన్న కిలో బీన్స్ ధర రూ.100కు పెరిగింది. రూ.20 ఉన్న బెండకాయల ధర ప్రస్తుతం రూ.35కు చేరింది. గతంలో రూ.25 ఉన్న దొండకాయలు కిలో రూ.40కు పెరిగింది. రూ.20 ఉండే బంగాళాదుంపలు కిలో ప్రస్తుతం 40-45 ధర పలుకుతోంది. కిలో క్యారెట్ ధర రూ.48-55ల మధ్య ఉంది. గతంలో రూ.30 ఉన్న కిలో మునగకాయలు ప్రస్తుతం రూ.90-100కు చేరుకుంది. గతంలో రూ.20 ఉన్న సొరకాయ ధర రూ.35-40 పలుకుతోంది. తగ్గిన మిర్చి ధరలతో ప్రజలు కాస్త ఊరట చెందుతున్నారు. గతంలో కిలో మిర్చి ధర రూ.100కు చేరుకోగా ప్రస్తుతం ప్రజలకు అందుబాటు ధరలో దొరుకుతోంది.

పెరిగిన ఆకుకూరల ధరలు

పోషక విలువలు కలిగిన ఆకుకూరల ధరలు ఆమాంతం పెరిగిపోయాయి. గతంలో గోంగూర, తోటకూర, పాలకూర, చుక్కకూర, పొన్నగంటి కూర కట్ట రూ.4కు అందుబాటులో ఉండేవి. ప్రస్తుతం ఆయా ఆకుకూరలు రూ.8-10కు పెరగటం గమనార్హం. ఆకుకూరలు ధరలు పెరిగినా నిత్యం వినియోగించాల్సి రావటంతో తప్పని పరిస్థితులలో ప్రజలు కొంటున్నారు.

సలసల కాగుతున్న నూనెలు

నూనెల ధరలపై ఎగుమతి సుంకం 20 శాతం పెంచటంతో అన్ని రకాల నూనెలు అమాంతం పెరిగిపోయాయి. నూనెలకు ఉన్న ▶ 2లో



రైతుబజార్‌లో నూనె విక్రయాలు ప్రారంభిస్తున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న

ప్రకాశంలో 3,405..బాపట్లలో 2,100

- ముగిసిన మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ
- కొన్ని షాపుల కోసం మద్యం వ్యాపారుల మధ్య తీవ్రమైన పోటీ
- విదేశాల నుంచి మద్యం దుకాణాల కోసం పెట్టుబడులు
- పాత, కొత్త వ్యాపారుల మధ్య కుదరని సఖ్యత



ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముగిసింది. ప్రకాశం జిల్లాలో 171 దుకాణాలకు గానూ మొత్తం 3,405 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.68.10 కోట్లు జమయ్యాయి. బాపట్ల జిల్లాలో 117 దుకాణాల కోసం 2,100 దరఖాస్తులు వచ్చాయి. వీటి ద్వారా రూ.42 కోట్లు రుసుం వచ్చింది. రాష్ట్రంలో అధికారంలోకొచ్చిన కూటమి ప్రభుత్వం మద్యం వ్యాపారాన్ని తిరిగి ప్రైవేట్ రంగంలోకి తెస్తూ నూతన మద్యం పాలసీని తెచ్చింది. ఈ మేరకు ప్రకాశం జిల్లాలో 171, బాపట్ల జిల్లాలో 117 మద్యం దుకాణాల ఏర్పాటు కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ నెల 14న లాటరీ ద్వారా రెండేళ్ల కాల పరిమితితో కూడిన మద్యం దుకాణాల ఏర్పాటు కోసం లైసెన్స్‌దారుల ఎంపికలు చేస్తారు. ఈ నెల 16 నుంచి కొత్త మద్యం దుకాణాలు అందుబాటులోకి వస్తాయి. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకునే వెసులుబాటు కల్పించారు. మద్యం షాపుల కోసం దరఖాస్తు చేసుకునే వారు ఒక్కో షాపునకు రూ.2 లక్షలు చొప్పున నాన్ రిఫండబుల్ రుసుం చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ సారి మద్యం దుకాణాల ఏర్పాటు వ్యయం పెరగడంతో పాత, కొత్త మద్యం వ్యాపారులు సిండికేట్ అయ్యారు. దుకాణాల ఏర్పాటుకు ఎంత ఖర్చవుతుందో లెక్క గట్టి భాగాలు వేసుకుని దరఖాస్తు చేశారు. ఈ మేరకు ముందుగా అధికారపార్టీ నేతలతో విధివిధానాల గురించి మాట్లాడుకుని నియోజకవర్గాల వారీగా మద్యం సిండికేట్‌గా ఏర్పడ్డారు. కొన్ని చోట్ల అధికారపార్టీ నేతలు, వారి అనుచరులు కలసి మద్యం కూటమిగా ఏర్పడ్డారు. అయితే సిండికేట్‌ల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన మేర దరఖాస్తుల ద్వారా ఆశించిన ఆదాయం రాకపోవడంతో మరో రెండు రోజుల పాటు దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచారు. కొందరు అధికారపార్టీ నేతలు కూడా దుకాణాల ఖరారు తర్వాత ఎవరికి ▶ 2లో

ధరల దసరా.!

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు సైతం నూనె ధరలను పెంచటం గమనార్హం. ప్రజలు ప్రధానంగా పామాయిల్, వేరుశనగ నూనె, సన్ ఫ్లవర్ నూనెలను అధికంగా వినియోగిస్తుంటారు. గతంలో రూ.100లో ఉన్న పామాయిల్ లీటర్ ధర ప్రస్తుతం రూ.125లకు చేరుకుంది. గతంలో రూ.110 ఉండే సన్‌ఫ్లవర్ లీటర్ ధర ప్రస్తుతం రూ.130-145 పలుకుతోంది. గతంలో 120 ఉండే వేరుశనగ నూనె లీటర్ ధర ప్రస్తుతం రూ.140-145 ఉంది. నూనె ధరలు ఇప్పట్లో తగ్గేట్లు కనిపించటం లేదని వ్యాపారులు చెబుతున్నారు.

రైతు బజార్లలో విక్రయ కేంద్రాలు

పెరుగుతున్న కూరగాయల ధరలు, నూనె ధరలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా రైతుబజార్లలో విక్రయ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నడుం బిగించింది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతు బజార్‌లలో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒంగోలు నగరంలోని కొత్తబస్టాండ్ సెంటర్ రైతు బజార్, దిబ్బల రోడ్, రైతుబజార్, సాయిబాబా గుడి రైతు బజార్‌లలో విక్రయ కేంద్రాలను ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, తహశీల్దార్ వాసు శుక్రవారం ప్రారంభించారు. ఆయా రైతుబజార్‌లలో పామాయిల్ లీటర్ రూ.110, నన్ ఫ్లవర్ రూ.124, వేరుశనగ లీటర్ రూ.143కు విక్రయిస్తున్నారు. అదేవిధంగా టమోటాలు కిలో రూ.40, ఉల్లిపాయలు రూ.35కు అమ్ముతున్నారు. రేషన్ కార్డు చూపిస్తే ఒక మనిషికి పామాయిల్ 3 ప్యాకెట్లు, వేరుశనగ లేదా సన్ ఫ్లవర్ 1 ప్యాకెట్ అందిస్తున్నారు. ఉల్లిపాయలు 2 కిలోలు, టమోటాలు ఎన్ని అయినా ఇస్తున్నట్లు రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్లు శివరామకృష్ణ, అమరేంద్ర వివరించారు. ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా పామాయిల్, సన్‌ఫ్లవర్, వేరుశనగ నూనెలు, ఉల్లిపాయలు, టూమోటాలను అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు.



మద్యం బాటిల్‌తో వెళుతున్న బాలుడు

పామూరులో మద్యం అమ్మకాల జోరు

ప్రజాశక్తి-పామూరు

'సమయం లేదు మిత్రమా' అన్న డైలాగును మందవ్మేవారు బాగా వంటబట్టించుకున్నట్లుగా కనబడుతోంది. ప్రభుత్వం కొత్త మద్యం విధానం ప్రవేశపెట్టడంతో ప్రస్తుతమున్న ప్రభుత్వ మద్యం దుకాణాలు త్వరలోనే మూతపడనున్నాయి. దీంతో అందినకాడికి దండుకొని జేబులు నింపుకుందామని మద్యం షాపుల యజమానులు, సిండికేట్ అమ్మకందారులు విచ్చలవిడిగా మద్యాన్ని విక్రయిస్తున్నారు. పట్టణంలో ప్రభుత్వ మద్యం షాపుల వద్ద పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు సీసాలు కొనుక్కొని వాటిని అధిక రేట్లకు అమ్ముకొని జేబులు నింపుకుంటున్నారు. ఈ విచ్చలవిడి అమ్మకానికి పోలీసుల మద్దతు ఉన్నట్లు పట్టణంలో చర్చించుకుంటున్నారు. పట్టణంలోని చిన్న చిన్న టీ కొట్టు, కూలింగ్ షాపులో బెల్ట్ షాపులా కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని పట్టణంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. మద్యం బాబులు రోడ్లపై తాగి వీర విహారం చేస్తున్నారు. మహిళలు రోడ్లపై నడవాలంటే భయపడుతున్నారు. మండలంలో బెల్ట్ షాపు లేని గ్రామాలు లేవు. ప్రతి గ్రామంలో మద్యం తాగి ఘర్షణ పడ్డ కేసులు ఎక్కువ ఉన్నాయి. మద్యం అమ్మకందారులకు నాయకుల సపోర్టు ఉండటంతో విచ్చలవిడిగా మద్యం అమ్ముకుంటున్నారు. మద్యం షాపుల ముందు సీసాలు చేత్తో పట్టుకొని బహిరంగంగా రోడ్లపై అమ్మకాలు కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారులు విచ్చలవిడి అమ్మకాన్ని అరికట్టి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రకాశంలో 3,405.. బాపట్లలో 2,100

(మొదటిపేజీ తరువాయి)

వచ్చాయే చూశాక సిండికేట్ అయ్యే వ్యవహారాల గురించి మాట్లాడుకోవచ్చని భావించారు. తమ వద్దకు వచ్చిన వారందరికీ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఈ రెండు రోజుల్లో లెక్కలు మారాయి. దశాబ్ద కాలం క్రితం మద్యం వ్యాపారాలు చేసిన వారు కూడా రంగప్రవేశం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులతో సంబంధం లేకుండా సిండికేట్ అయ్యి దరఖాస్తులు చేసిన పరిస్థితి కూడా ఉంది. స్థానికంగా అధికారపార్టీ నేతల అండ లేకపోయినా రాష్ట్రస్థాయిలో తమకు అండదండలు ఉన్నాయని, వ్యవస్థలను మేనేజ్ చేయగలం అన్న ధీమాతో వీరు మద్యం వ్యాపారం లోకి వస్తున్నారు. ఇటీవల జరిగిన అధికారుల బదిలీల్లో కూడా స్థానిక ప్రజాప్రతినిధుల ప్రమేయం పెద్దగా లేకపోవడంతో దీన్ని అలుసుగా తీసుకుని నియోజకవర్గాల్లో అధికార సిండికేట్లతో పాటు అదనంగా రెండు, మూడు వరకు సిండికేట్లు కొత్తగా వచ్చాయి. దీంతో ప్రభుత్వం ఆశించిన మేర దండిగానే దరఖాస్తులు రావడంలో ప్రకాశం, బాపట్ల జిల్లాల నుంచి రూ.109.10 కోట్ల మేర ఆదాయం వచ్చినట్లయింది.

ఈ సారి విదేశాల్లో ఉన్నవారు మద్యం వ్యాపారంపై ఆసక్తి ప్రదర్శించారు. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ఉన్న తమ వారి ద్వారా పెట్టుబడులు పెట్టారు. ఇలా కోటి రూపాయలకు పైగా ఒక్కొక్కరు పెట్టుబడి పెట్టడం గమనార్హం. ఇక్కడి వారు వ్యాపారం ఎలా ఉంటుందో అని భారీగా పెట్టుబడి పెట్టడానికి జంకారు గానీ ఎన్ఆర్ఐలు ఎన్ని కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టేందుకు అయినా సిద్ధపడ్డారు. ఈ కారణంగా రెండు జిల్లాల్లో కొన్ని చోట్ల తప్ప అత్యధిక ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో మద్యం దుకాణాలు కోసం పోటీ పెరిగింది. వ్యాపారం బాగా ఉంటే చోట ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. ప్రకాశం జిల్లాలో ఒక్కొక్క దుకాణానికి సగటున 20 దరఖాస్తులు రాగా, బాపట్ల జిల్లాలో సగటున 18 దరఖాస్తులు వచ్చాయి.

భారంగా పైపుల ధరలు

(మొదటిపేజీ తరువాయి)

అద్దెను పెంచేశారు. 15 కేజీల పైపునుకు రోజు బాడుగకు రూ.100 వసూలు చేసేవారు. ఇప్పుడు 150 నుంచి రూ.200 వరకు చెల్లించాలంటున్నారు. అవి కూడా మార్కెట్లో అందుబాటులో ఉండటం లేదు. బాడుగకు ఎక్కడా దొరకకపోవడంతో ఎక్కువ ధర చెల్లించైనా రైతులు కొనేస్తున్నారు.

ప్రభుత్వం నుంచి అందని భరోసా..

గత ప్రభుత్వం రైతులకు రాయితీ కింద పీవీసీ పైపులు పంపిణీ చేసింది. అవి భూమిలో పాతుకొని నీరు సరఫరా చేసేందుకు వినియోగించేవారు. కానీ ఇప్పుడు నల్లపైపులు పంపిణీ చేస్తున్నారు. అవి బయట మాత్రమే ఏర్పాటు చేసుకొని నీటిని సరఫరా చేయాలి. సుదూరాన ఉన్న పొలాలకు అవి ఏర్పాటు చేయడం కష్టతరం కావడం, రాయితీ కింద ధర కూడా అధికంగా ఉండటంతో రైతులు కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదు. చాలా మంది పీవీసీ పైపులు కావాలని ఆర్బీకేల్లో అడుగుతున్నారు. అవి పథకంలో లేవని సిబ్బంది చెబుతుండటంతో రైతులు బయట కొనుగోలు చేస్తున్నారు.

రూ.20 వేలు ఖర్చు చేశా..

దేవసొత్తు కోటేశ్వర్లు నాయక్, రైతు, మెట్టబోడుతాండా

ఆరు ఎకరాల్లో కంది పంట వేశాను. సాగునీరు లేక పంట ఎండు దశలో ఉంది. అరకొరగా వస్తున్న బోరు నీటిని మళ్లించేందుకు రూ.25 వేలు పైపులకే ఖర్చు పెట్టా.. పైపులు సరిపోకపోవడంతో బాడుగకు రోజుకు రూ.100 చొప్పున 10 పైపులు తెచ్చాను. నీటి కోసం ఇలా రూ.వేలల్లో ఖర్చు చేస్తే గానీ పంట చేతికి వచ్చేలా కనిపించడం లేదు.

కందిపప్పు పంపిణీ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-కురిచేడు

'పండుగకు పేదలకు కందిపప్పు అందేనా?' అనే శీర్షికతో ఇటీవల ప్రజాశక్తిలో కథనం వచ్చిన సంగతి పాఠకులకు విదితమే. దీనిపై స్పందించిన జిల్లా యంత్రాంగం కురిచేడు మండలంలోని 25 షాపులలో 11,300 కార్డుదారులకు పంపిణీ చేయడానికి దొనకొండ స్టాక్ పాయింట్ నుంచి కురిచేడు రేషన్ షాపులకు కందిపప్పు చేరింది. శనివారం నుంచి లబ్ధిదారులకు కందిపప్పు అందజేయడానికి రెవెన్యూ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

GWOP 17/2024

బండారు రమేష్‌బాబు .... పిటిషనర్

వర్సెస్

Nill ...... రెస్పాండెంట్

జనరల్ నోటీసు

పై తెలిపిన నెంబరు కేసు నందు పై తెలిపిన కోర్టు వారు ఎదుట పై తెలిపిన పిటీషనరు తన మైనరు కుమారులు అయన 1) బండారు జోన్ ధన్ అలిస్టర్ వయస్సు 17 సంవత్సరాలు 2) బండారు గిడియన్ అలిస్టరు వయస్సు 13 సంవత్సరాలు యొక్క ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని అమ్ముటకు గాను పర్మిషన్ కోరుచూ పై కోర్టు వారి ఎదుట పిటిషన్ దాఖలు చేసి యున్నారు ఇందువిషయమై ఆక్షేపణలు ఉన్నవారు పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 22.10.2024 న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు హాజరుపడి మనవి చేసుకోవవలసినదిగా కోరడమైనది

షెడ్యూలు

ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్ రిజిస్ట్రీ ఇందుర్తినగర్ ఎక్స్టెన్షన్ ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్ ఒంగోలు రూరల్ సర్వే నెంబర్.40, ప్లాట్ నెంబర్.57 RCCబిల్డింగ్, డోర్ నెంబర్ 1-54Bవిస్తీర్ణం 161.3/9 చదరపు గజాలకు హద్దులు:

తూర్పు :ప్లాట్ నెంబర్ 58 ఈ దిశ 70 అడుగులు **దక్షిణం** : 30 అడుగుల రోడ్డు ఈ దిశ 21 అడుగుల 6 ఇంచేలు, **పడమర** :జాయింట్ గోడ ఈ ఆస్తికి బండారు అనీల ఆస్తికి మధ్యన ఈ దిశ 70 అడుగులు, **ఉత్తరం** : ప్లాట్ నెంబర్ 53 ఈ దిశ 20అడుగులు

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ముప్పరాజు నాగేశ్వరావు
పిటిషనర్ తరపు న్యాయవాది,
ఒంగోలు,ప్రకాశంజిల్లా.

మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే బిఎన్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబును సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ ఉండవల్లిలోని ఆయన నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయవాడ వరద బాధితులకు సహాయంగా సంతనూతలపాడు నియోజకవర్గం తరపున రూ.1,27,34,809 విరాళాలను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు గ్రానైట్ అసోసియేషన్ నాయకులు, నియోజకవర్గ, మండల నాయకులు మంత్రిని కలిశారు.



మంత్రి లోకేష్‌తో ఎమ్మెల్యే బీఎన్, నాయకులు

దస్తావేజులు పోయినవి

నా పేరు గోపు వెంకట సుబ్బయ్య తండ్రి : సుబ్బారాయుడు నేను తాటిచర్ల గ్రామములో నివాసం ఉంటున్నాను. మా ఇంటికి సంబందించిన లింకు దస్తావేజులు నెంబర్.994/2021 ఒరిజినల్ దస్తావేజులు జిరాక్స్ తీసుకొనుటకు పోతుండగా బస్టాండ్ సెంటర్లో పోయినది. కావున ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల మా చిరునామాకు గాని క్రింది ఫోన్ నెంబర్ కు గాని చేర్చవలసిందిగా ప్రార్థిస్తున్నాము

మా చిరునామా
గోపు వెంకట సుబ్బయ్య
డోర్ నెంబరు 2/164, తాటిచర్ల గ్రామము,
కోమరోలు మండలం, ప్రకాశం జిల్లా.
సెల్ : **9177669751**

శ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.196/2014

వేంపాటి అచ్చిరెడ్డి వగైరాలు ... వాదులు

Vs

వేంపాటి తిరుపతమ్మ వగైరాలు ... ప్రతివాదులు

ప్రతివాదులు
107,110,116,121,122,
123,125,126 మరియు 127:

D107): ఉడుముల సావిత్రమ్మ, భర్త యర్రయ్య R/o కొనకనమిట్ల గ్రామం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

D110):వెన్నా పుల్లమ్మ భర్త చంద్రారెడ్డి R/o కొనకనమిట్ల గ్రామం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

D116) : కళ్ళం వెంకటేశ్వర రెడ్డి తండ్రి గురవయ్య R/o కొనకనమిట్ల గ్రామం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

D121): బండి చిన్నమ్మ భర్త యోగి రెడ్డి R/o లింగన్నపాలెం గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా

D122): పుట్లూరి కోటిరెడ్డి తండ్రి కోటిరెడ్డి R/o పుట్లూరి వారి పాలెం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

D123): చిన్నపురెడ్డి కోటమ్మ భర్త తిరుపతిరెడ్డి R/o పుట్లూరి వారి పాలెం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

D125): చిన్నపురెడ్డి వెంకటేశ్వర్లు తండ్రి పెదకోటయ్య, R/o పుట్లూరి వారి పాలెం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

D126): మూలె నరసింహారెడ్డి తండ్రి పప్పిరెడ్డి R/o పుట్లూరి వారి పాలెం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

D127): మూలె బ్రహ్మయ్య తండ్రి పప్పిరెడ్డి R/o పుట్లూరివారిపాలెం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాదులు మీపై దావా పరిహారం నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ:24-10-2024 నకు వాయిదా వేసినారు.గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియ చేసు కొనగలరు. లేని యెడల ఈ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: **24-10-2024**

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాది తరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : **9032270354**

దావా సమను

మహారాజశ్రీ

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఓ.ఎస్. 130/2024

గోపిశెట్టి చిరంజీవి .... వాది

వర్సెస్

అనుముల గౌరీశంకర్ .... ప్రతివాది

టు,
అనుముల గౌరీశంకర్, వయసు: 53 సం॥
తండ్రి: ఆంజనేయులు, హిందూ, వ్యాపారం,
నివాసం: జంకె రామిరెడ్డి కాలనీ, వేములకోట గ్రామం, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.
సెల్: 9848318573.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం నిమిత్తం అనగా దావా ప్రామిసరీ నోట్లు 18-03-2021వ తేదీన రూ. 4,00,000/-, మరియు 30-03-2021వ తేదీన రూ. 3,25,000/-లు బాకీని గురించి నీ మీద పై కోర్టులో, పై నెంబరున దావా దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై నీకు పలుమార్లు దావా సమన్లు పంపగా అవి నీకు ముట్టని కారణం చేత ఈ పేపరు దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 28-10-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: **28-10-2024**

మార్కాపురం **అరవపల్లి శ్రీనివాసరావు**
వాది తరపు అడ్వకేట్
మార్కాపురం,
సెల్: **9248515151.**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.ఎస్.నెం:207/2019

గోరంట్ల పెద్ద నరసయ్య ... వాది

వర్సెస్

రావిపాటి మాల్యాద్రి (డైడ్) ...ప్రతివాది

To,
R3)
రావిపాటి భార్గవి, తండ్రి మాల్యాద్రి,
చెన్నుపాడు గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా.

జనరల్ నోటీసు

మీ తండ్రిగారైన రావిపాటి మాల్యాద్రి, వాది వద్ద అప్పు తీసుకొని బాకీ చెల్లించనందున వాది మీ తండ్రి పై బాకీ వసూలు నిమిత్తము పై నెంబరు దావా దాఖలు చేయగా సదరు దావా పెండింగ్ లో ఉండగా మీ తండ్రిగారు మరణించినారు. ఆయన వారసులైన మిమ్ములను పై నెంబరు దావాలో వాది ప్రతివాదులుగా చేర్చమని పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు ఎన్ని మార్లు మీకు నోటీసులు పంపించి నను మీకు చేరి ఉండలేదు. మీ హాజరు నిమిత్తము పై నెంబర్ దావాను శ్రీ కోర్టు వారు తే:16-10-2024దికి వాయిదా వేసి ఉన్నారు. పై నెంబరు దావాలో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తే:16-10-2024దిన ఉదయం గం.10:30 నిమిషములకు మీరు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు పై దావాను మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

పొదిలి
తేదీ:10-10-2024
వాయిదా తేదీ : **16-10-2024** ఇట్లు
ఉడుముల లక్ష్మిరెడ్డి , బి.ఏ.బీఎల్,
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : **9440202059.**

దాతల సహకారంతో రైతుల కల సాకారం

- నల్లూరి పౌండేషన్ సహకారంతో కారుమంచి మేజర్‌కు మర్మతులు
- కృష్ణసాయి గ్రానైట్ సహకారంతో అగ్రహారం మేజర్‌లో జంగిల్ క్లియరెన్స్

ప్రజాశక్తి-చీమకుర్తి

సాగర్ కాలువలలో జంగిల్ క్లియరెన్స్, మరమ్మతు పనుల గురించి గత ఐదేళ్లుగా ప్రభుత్వం పట్టించుకోలేదు. రామతీర్థ రిజర్వాయర్ దిగువన ఒంగోలు బ్రాంచి కాలువ, దాని అనుబంధ మేజర్లు కాలువలు పూడిపోయాయి. పిచ్చి మొక్కలతో నిండి నీటి పారుదల కూడా లేదు. ఈ నేపథ్యంలో కెవిపాలెంకు చెందిన ప్రవాసభారతీయుడు, నల్లూరి పౌండేషన్ అధినేత నల్లూరి వెంకటశేషయ్య స్పందించారు. రైతుల కోరిక మేర కారుమంచి కాలువలో 5 మైళ్ల దూరం జంగిల్ క్లియరెన్స్,మరమ్మతు పనులు చేపట్టడానికి ముందుకొచ్చారు. తూమును నిర్మించి కొత్త షట్టర్లు ఏర్పాటు చేయించారు. కాలువ దిగువన ఉన్న 10 గ్రామాల రైతులు శుక్రవారం నల్లూరి పౌండేషన్ అధినేత నల్లూరి వెంకటశేషయ్య ఫోన్ చేసి తమ గ్రామాల పరిధిలోని కారుమంచి కాలువ జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని కోరారు. దీంతో స్పందించిన నల్లూరి వెంకటశేషయ్య రెండు పొక్లయిన్లుతో కాలువ మరమ్మతులు పనులు ప్రారంభించారు. పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించి రైతులకు నీరందిస్తామని వెంకట శేషయ్య తెలిపారు. ఈ సందర్భంఆ పలువురు రైతులు నల్లూరి పౌండేషన్ నల్లూరి వెంకట శేషయ్య,ప్రతినిధులు పాలడుగు వెంకట నారాయణ,పుట్టాశ్రీను,గోరంట్లప్రసాదును కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



కారుమంచి కాలువ జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభిస్తున్న నల్లూరి పౌండేషన్ ప్రతినిధులు



జంగిల్ క్లియరెన్స్,పూడికతీత అనంతరం అగ్రహారం మేజరు కాలువ

అగ్రహారం మేజరు కాలువ పనులు పూర్తి

అగ్రహారం మేజరు కాలువలో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులు కృష్ణసాయి గ్రానైట్ అధినేతలు శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా హనుమంతరావు ఆధ్వర్యంలో పూర్తి చేయించారు. 4 కిలోమీటర్ల పొడవునా కాలువ పనులు పూర్తి చేయించారు. దీంతో చీమకుర్తి,అగ్రహారం గ్రామాల రైతులకు సాగర్ నీరు పూర్తిస్థాయిలో అందే అవకాశం ఏర్పడింది. కోరిన వెంటనే స్పందించి కాలువ పనులు పూర్తి చేసిన శిద్దా వెంకటేశ్వరరావు,శిద్దాహనుమంతరావుకు ఆయా గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

గొర్రెల చోరీ కేసులో నిందితులు అరెస్టు

- రూ.2,05 లక్షల నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సిఐ రామారావు

ప్రజాశక్తి-దర్శి

గొర్రెల చోరీ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2,05 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ వై.రామారావు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ వివరాలు వెల్లడించారు. నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం, గోవిందపల్లి గ్రామానికి చెందిన పెనుగొండ కుళ్లాయప్ప, నంద్యాల జిల్లా అవుకు మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన ఎరుకలి చిన్నఆంజనేయులు, నంద్యాల జిల్లా బనగానపల్లెకు చెందిన దేవరకొండ రమేష్ అనే వారు ముఠాగా ఏర్పడి గొర్రెలను చోరీ చేస్తున్నట్లు తెలిపారు. నిందితులపై ముండ్లమూరు ముండ్లమూరు, దర్శి, బేస్తవారిపేట, నాగులుప్పలపాడు పోలీస్‌స్టేషన్ల కేసులు నమోదైనట్లు తెలిపారు. ఈ క్రమంలో ముండ్లమూరు, దర్శి ఎస్‌ఐలు తమ సిబ్బందితో కలిసి పులిపాడు గ్రామ శివారులో నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2.05 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ముండ్లమూరు ఎస్‌ఐ వై. నాగరాజును, దర్శి ఎస్‌ఐ ఎం.మురళి, వారి సిబ్బందిని ఎస్‌పి దామోదర్ అభినందించినట్లు సిఐ తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న సిఐ రామారావు


మళ్లీ నాసిక్ నాన్ జ్యుడీషియల్ స్టాంపులు..!

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నాసిక్‌లో తయారయ్యే నాన్ జ్యుడీషియల్ స్టాంపులు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. గతంలో నాసిక్ తయారయ్యే నాన్ జ్యుడీషియల్ స్టాంపులనే రిజిస్ట్రేషన్లు, ఆఫిడవిట్ దాఖలు తదితర కార్యకలాపాలకు ఉపయోగించేవారు. ఇవి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే కాకుండా స్టాంపు వెండర్ల వద్ద కూడా లభించేవి. రూ.20, రూ.50, రూ.100 స్టాంపులు నాణ్యతతో.. సుదీర్ఘకాలం మన్నికగా ఉండేవి. గత వైసిపి ప్రభుత్వం వీటిని కొనుగోలు చేయలేక నాసిక్ స్టాంపుల విక్రయాలను నిలుపుదల చేసింఇ. చివరిగా 2022 ఆగస్టు నెలాఖరులో కొనుగోలు చేసి ఆతర్వాత ముగింపు పలికింది.

ఇ-స్టాంపింగ్ పేరుతో...

గతంలో అప్పటి వైసిపి ప్రభుత్వం ఇ-స్టాంపింగ్ పేరుతో నాసిరకం పత్రాలు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆ పత్రాలపై రాసిన అక్షరాలు కొద్ది రోజులకే చెరిగి పోతున్నాయంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ పట్టించుకోలేదు. వీటిపై ప్రజలకు సమాధానం చెప్పలేక సబ్ రిజిస్ట్రార్లు ఇబ్బందులు పడేవారు. మరో ప్రత్యామ్నాయం లేకపోవటంతో ప్రజలు వాటిని కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తిరిగి నాసిక్ నుంచి నాన్ జ్యుడీషియల్ స్టాంపులకు తెప్పించేందుకు సన్నద్ధం చేస్తోంది. ఏయే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఎంతమేర అవసరమో వివరాలు సేకరించింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 18 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. మార్కాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రూ.10 స్టాంపులు రూ. 25 వేలకు, రూ.20 స్టాంపులు రూ.25 వేలకు, రూ.50 స్టాంపులు రూ. 25వేలకు, రూ.100 స్టాంపులు రూ. 40 వేల రూపాయలకు అవసరమని అధికారులకు ఇండెంట్‌ను పంపించినట్లు సమాచారం. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా రూ.10 లక్షల విలువైన స్టాంపులు అవసరమంటూ స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు కమిషనర్ కార్యాలయానికి ఇండెంట్ పంపినట్లు తెలిసింది. త్వరలోనే నాసిక్ నుంచి నాన్ జ్యుడీషియల్ స్టాంపులు వచ్చే అవకాశం ఉంది.





నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

తగరం కోటయ్యకు నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి అరుధతి నగర్‌కు చెందిన తగరం కోటయ్య శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న మాజీ మంత్రి మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ కోటయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో జరుగుమల్లి ఉప సర్పంచి దుంపా అనిల్ కుమార్ రెడ్డి, బత్తిన మనోహర్ తదితరులు ఉన్నారు.

చీమకుర్తిలో 340 దరఖాస్తులు

ప్రజాశక్తి- చీమకుర్తి

చీమకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 16 మద్యం షాపులకుగానూ శుక్రవారం సాయంత్రానికి 349 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ సిఐ సుకన్య తెలిపారు. చీమకుర్తి మండల పరిధిలో తొమ్మిది షాపులకు గానూ 209 దరఖాస్తులు, సంతనూతలపాడు మండల పరిధిలో నాలుగు షాపులకు గానూ 55 దరఖాస్తులు, మద్దిపాడు మండల పరిధిలో మూడు షాపులు గానూ 77 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. మద్యం దుకాణాల టెండర్లకు ప్రక్రియకు శుక్రవారంతో గడువు ముగిసినట్లు సిఐ తెలిపారు.

మహిళ మెడలోని బంగారం గొలుసు చోరీ

ప్రజాశక్తి-టంగుటూరు

గుర్తుతెలియని వ్యక్తులు ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కొని పరారీ అయిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... టంగుటూరుకు చెందిన పమిడి రంగమ్మ అనే మహిళ విజయదశమి సందర్భంగా పోలేరమ్మ తల్లిని దర్శించుకొనేందుకు వెళ్లింది. అమ్మవారిని దర్శించుకొని ఇంటికి బయలు దేరింది. విష్ణాలయం దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు ఇద్దరు బైకుపై అక్కడికి వచ్చారు. ఎవరితో అడస్ అడుగుతున్నటుల నటించి ఆమె మెడలోని మూడు సవర్ల బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పరారీ అయ్యాడు. బాధితురాలు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రంగమ్మ పిర్యాదు మేర కేసు పోలీసులు నమోదు చేశారు. ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శింగరాయకొండ సిఐ చావా హజరత్తయ్య, టంగుటూరు ఎస్‌ఐ నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో నిందితులను పట్టుకొనేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు.

14 మద్యం దుకాణాలకు 385 దరఖాస్తులు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని 14 మద్యం షాపులకు మొత్తం 385 దరఖాస్తులు వచ్చినట్లు సిఐ ఎం. శివకుమారి తెలిపారు. మద్యం దుకాణాలకు టెండర్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసినట్లు ఆమె తెలిపారు. శింగరాయకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని శింగరాయకొండ, కొండపి, జరుగుమల్లి, పొన్నలూరు మండలాల్లోని 14 దుకాణాలకు 2024- 2026 సంవత్సరాలకు గానూ 385 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.7.7 కోట్లు ఆదాయంగా వచ్చినట్లు సిఐ తెలిపారు.



మాట్లాడుతున్న పోస్టల్ ఎఎస్పిఒ జి శ్రీనివాసరావు

పోస్టల్ సేవలు విస్తరించాలి

ప్రజాశక్తి - పర్చూరు

గ్రామాల్లో పోస్టల్ సేవలను విస్తరించాలని ఎఎస్పిఓ జి శ్రీనివాసరావు కోరారు. పోస్టల్ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతు విద్యార్థుల్లో పొదుపుపై అవగాహన పెంచాలని సూచించారు. ప్రతి పాఠశాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించి విద్యార్థుల ఆధార్‌లను అప్డేట్ చేయాలని అన్నారు. పాఠశాలల్లో పోస్టల్ స్టాంప్స్‌పై అవగాహన పెంచాలని కోరారు. గ్రామాల్లో ప్రజలకు గ్రామీణ తపాలా జీవిత బీమా అందించాలని సూచించారు. ఈదర రాజశేఖర్ మాట్లాడుతూ పోస్టల్ సేవలను ప్రతి గ్రామాన విస్తరించాలని కోరారు. స్థానిక సబ్ పోస్ట్ మాస్టారు కోడూరి వీర బ్రహ్మచారి మాట్లాడుతూ పోస్టల్ సేవలు అందించడంలో సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. పోస్టల్ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిహెచ్ రమణ, ఎ ఉమామహేశ్వరరావు, బీపీఎంలు పాల్గొన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - ఇంకొల్లు



ఏలూరి సాంబశివరావు

శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు నియోజక వర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు సాధించిన విజయోత్సవమే దసరా అన్నారు. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని పేర్కొన్నారు. జగన్మాత ఆశీస్సులతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ప్రజలందరూ సుఖశాంతులు, సిరి సంపదలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా, భవిష్యత్తులో దేశానికి తలమానకంగా నిలుస్తుందని అన్నారు. గత పాలనలో రాష్ట్రం అధోగతిపాలైందని ఆరోపించారు. ప్రస్తుతం అన్ని శాఖలు ప్రణాళికాబద్ధంగా విజన్‌తో ముందుకు సాగుతున్నాయని అన్నారు. దసరా అందరి జీవితాల్లో మార్పు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం నిత్యం విజయాలతో అగ్ర భాగాన నిలవాలని కోరారు.

బాపట్ల : నియోజకవర్గ ప్రజలకు ఎంఎల్ఎ వేగేశన నరేంద్ర వర్మ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకునే విజయదశమి పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.

పట్టణ ఎస్ఐగా చంద్రావతి

ప్రజాశక్తి - బాపట్ల



ఎస్ఐ చంద్రావతి

బాపట్ల పట్టణ నూతన ఎస్ఐగా చంద్రావతి శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లా నుండి ఆమె బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో గంజాయి నిర్మూలన కృషి చేస్తానని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. మహిళా రక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. బాధ్యతలు చేపట్టాక స్థానిక గడియార స్తంభం సెంటర్లో వాహనాల పత్రాలు తనిఖీ చేశారు. వాహనాలకు సరైన పత్రాలతో పాటు వాహన చోదకులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు.

జిఓ నెంబర్ 177ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - చీరాల



సమావేశంలో మాట్లాడుతున్న జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు

తెలుగు మీడియం రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబర్ 117 రద్దు చేయాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు కోరారు. స్థానిక ఎన్‌జిఒ భవనంలో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27న జిల్లా స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్ష దేశాయిపేట ఉన్నత పాఠశాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు నవంబర్ 9, 10తేదీల్లో విశాఖ పట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో విద్య, వైద్యం, సంస్కృతిక, పర్యవారణం, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆరోగ్యం వంటి అంశాలపై చర్చించారు. ఆయా రంగాల జిల్లా కన్వీనర్లను ఎన్నుకున్నారు. నూతన విద్యా విధానం వలన ప్రాథమిక విద్యను ఉన్నత పాఠశాల్లో విలీనం చేసిన కారణంగా బడిమానేసే విద్యార్థులు పెరిగారని అన్నారు. తెలుగు మీడియం లేనందున విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని అన్నారు. 117జిఒ రద్దు చేయాలని కోరారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. రాబోవు తరాలకు ఆరోగ్య వంతమైన వాతావరణం కల్పించేందుకు అందరూ బాధ్యత వహించాలని అన్నారు. పాఠశాల్లో విద్యార్థులకు గురజాడ అప్పారావు వంటి కవుల రచనలపై శిక్షణ ఇచ్చి దేశభక్తి భావాన్ని పెంచాలని కోరారు. కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై భాస్కరరావు, తంగా శ్రీనివాసరావు, కోశాధికారి మాల్యాద్రి, డి నారపరెడ్డి, శ్రీనివాసరావు, రంగారావు, హరిబాబు, దక్షిణామూర్తి, శివన్నారాయణ, హేమంత్ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓట్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం



పట్టబద్రుల ఓట్లు నమోదు చేయిస్తున్న యుటిఎఫ్ ఉపాధ్యాయులు

వచ్చే ఫిబ్రవరిలో జరుగుతున్న పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు పట్టబద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య తెలిపారు. స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో గుంటూరు, కృష్ణ జిల్లాల పట్టబద్రుల ఎన్నికలకు ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని రెడ్ క్రాస్ చైర్మన్ కాళేపల్లి గౌరీ శంకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రుల ఎన్నికల్లో ఓటరుగా నమోదు కావడానికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్, ఫోటో, ఆధార్ కార్డ్ ఉన్నట్లయితే ఆన్లైన్ ద్వారా ఓటుకు ధరకాస్తు చేయవచ్చని తెలిపారు. 2021 అక్టోబర్ 31లోపు డిగ్రీ లేదా డిప్లొమా పొందిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్లో లేదా ఆఫ్లైన్లో ఫార్మ్ 18 ద్వారా ఓటర్లు గా నమోదు చేసుకోవచ్చని అన్నారు. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ గణేష్‌రావు, అబుల్ మాలిక్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు పి ఏడుకొండలరావు, మాజీ సైనికో ఉద్యోగి నర్రా నాగభూషణం, ఉపాధ్యాయులు డి శ్రీనివాసరావు

మల్లికార్జునస్వామిని దర్శించుకున్న మంత్రులు

ప్రజాశక్తి - రేపల్లె



శ్రీశైల మల్లిఖార్జునుడిని దర్శించుకున్న మంత్రి సత్యప్రసాద్

సుప్రసిద్ధ ఆలయమైన శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మంత్రులు శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకు న్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. వేద పండితుల ఆశీర్వచనాల మధ్య స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సంధర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆలయ అర్చకులు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు జ్ఞాపిక బహూకరించారు.

15 మద్యం షాపులకు 445 దరఖాస్తులు

అత్యధికంగా మార్టూరులో 190దరఖాస్తులు

ప్రజాశక్తి - పర్చూరు



మాట్లాడుతునన ఎక్సైజ్ సిఐ భుజంగరావు

పర్చూరు, యద్దనపూడి, మార్టూరు, ఇంకొల్లు మండలాల్లోని 15మద్యం షాపులకు ఆన్ లైన్ ద్వారా 445 దరఖాస్తులు అందినట్లు ఎక్సైజ్ సీఐ ఎమ్ భుజంగరావు తెలిపారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పర్చూరు మండలంలోని 4 షాపులకు 77, యద్దనపూడి మండలంలోని 2 షాపులకు 41, మార్టూరు మండలంలోని 6 షాపులకు 190, ఇంకొల్లు మండలంలోని 3 షాపులకు 137 దరఖాస్తులు అందినట్లు వివరించారు. ఈనెల 14న బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సమక్షంలో డ్రా తీయనున్నట్లు తెలిపారు. డ్రా లో గెలుపొందిన వారు తమ వైన్ షాపులను రాష్ట్ర, జాతీయ రహదారులకు 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. రిజిస్ట్రేషన్ కాబడిన పాఠశాలలు, దేవాలయాలు, మసీదులు, చర్చిలకు వైన్ షాపు 100 మీటర్ల దూరంలో ఉండాలని తెలిపారు.



రాజారావును పరామర్శిస్తున్న అనగాని శివప్రసాద్

టీడీపీ శ్రేణులకు భరోసా

ప్రజాశక్తి - రేపల్లె

తెలుగుదేశం శ్రేణులకు నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మండలంలోని ఉప్పూడి పంచాయతీ మాజీ సర్పంచ్ దామెర్ల రాజారావు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఆయనను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ పార్టీకి అండగా ఉండి సహాయ సహకారాలు అందించిన శ్రేణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను తరపున తామున్నామని భరోసా కల్పించారు. కార్యకర్తల ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా సహాయ సహకారాలు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. నాయకులు, కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ఎల్లప్పుడు తోడుగా ఉంటామని అన్నారు. రాజారావు త్వరగా కోలుకుని చురుకుగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పంతాని మురళీధరరావు, దేవగిరి రవి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కశ్యాపురం గ్రామంలోని స్వప్న రైస్ మిల్లులో అక్రమంగా నిల్వచేసిన 300 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా సివిల్ సప్లై అధికారులు అద్దంకి, పంగులూరు మండలాల్లోని వివిధ రైస్ మిల్లలను తనిఖీ చేశారు. కస్యాపురంలోని స్వప్న రైస్ మిల్లును కూడా అధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అక్రమంగా నిల్వచేసిన 300 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఆ రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి, రైస్ మిల్ యజమానిపై 6ఎ క్రిమినల్ కేసు నమోదు చేస్తామని సివిల్ సప్లై డిఎస్ఓ విలియమ్స్ తెలిపారు. రేషన్ బియ్యాన్ని ఎక్కడైనా, ఎవరైనా అక్రమంగా నిల్వచేసిన, అక్రమంగా రవాణా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రేషన్ బియ్యం అక్రమాలు సహించేది లేదని హెచ్చరించారు. బియ్యం అక్రమ నిల్వల సమాచారం తెలిసిన వాళ్లు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమాచారం చెప్పిన వాళ్ల పేర్లను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. నిరంతరం బియ్యం అక్రమాలపై నిఘా ఉంచినట్లు తెలిపారు. అక్రమ రవాణా అరికడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు గీతా రాణి, షఫీ, అబ్రహం పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
శనివారం 12 అక్టోబర్ 2024

మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం


మంత్రి రవీంద్రతో మాట్లాడుతున్న నూకసాని

తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ మరియు మైన్స్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రని శుక్రవారం రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీతో కలిసి తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు నందిగాం బ్రహ్మయ్య, రాష్ట్ర బీసీ విభాగపు అధికార ప్రతినిధి నలగాటి మల్లికార్జున నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. బీసీల అభ్యున్నతిపై మాట్లాడారు. బీసీల అభివద్ధికి కషి చేయాలని కోరారు.

5,955 మంది కౌలు రైతులకు కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం


నీరజ

యర్రగొండపాలెం నియోజకవర్గంలో 5,955 మంది కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు పంపిణీ చేసినట్లు యర్రగొండపాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు కె నీరజ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ యర్రగొండపాలెం మండలంలో 1534 మంది కౌలు రైతులకు గానూ 1177 మందికి, త్రిపురాంతకం మండలంలో 1534 మందికి గానూ 1438, పుల్లలచెరువు మండలంలో 1314 మందికి గానూ 1407, పెద్దదోర్నాల మండలంలో 877 మందికి గానూ 862, పెద్దారవీడు మండలంలో 1023 మందికి గానూ 1071 మంది కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. అయితే కౌలు రైతులు ఎవరికీ ఇంకా పంట రుణాలు మంజూరు కాలేదని చెప్పారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం



ధర్నా చేస్తున్న కార్మికులు

మార్కాపురం మున్సిపాలిటీలో అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. తొలగించిన వారిలో 30 ఏళ్లుగా పనిచేస్తున్న వారూ ఉన్నారని, వారిని తొలగించడం ఏమిటని సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా జరిగింది. ధర్నాలో తొలగింపబడిన కార్మికులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణకు వినతిపత్రం అందించారు.


నూనె విక్రయాలు ప్రారంభిస్తున్న దృశ్యం

తగ్గింపు ధరలకు నూనెలు విక్రయం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పెరిగిన ధరలతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో అన్ని విధాలా సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు ఇన్చార్జి తహసిల్దార్ నలగాటి మల్లికార్జుననాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం ప్రధాన రహదారిలో వంట నూనెల విక్రయ కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసి పామాయిల్ రూ.110, సన్ ఫ్లవర్ రూ. 124 చొప్పున విక్రయించేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు వంట నూనె ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు మస్తాన్ వలి, కామేపల్లి వెంకటేశ్వర్లు, మంత్రు నాయక్, కంచర్ల సత్యనారాయణ గౌడ్, పుల్లలచెరువు మండల నాయకులు పయ్యావుల ప్రసాద్, ఎం మల్లికార్జునచారి, చెన్న వీరయ్య, వెంకట్రావు గౌడ్, జనసేన మండల అధ్యక్షుడు ఆకుల రమేష్, ఇలియాజ్ పాల్గొన్నారు.

మురుగు కాలువలో మృత పిండం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని డాక్టర్ రంగనాయకులు హాస్పటల్ సమీపంలోని మురుగు కాలువలో ఓ మృత పిండం శుక్రవారం వెలుగు చూసింది. మృత పిండం వయసు మూడు నెలలు ఉండవచ్చని అంచనా. సమీప హాస్పటల్‌లో అబార్షన్ చేయించుకుని.. అక్కడ పడేసినట్లు ప్రచారం జరుగుతోంది.

వెలిగొండ నిర్వాసితులకు

పరిహారం వెంటనే ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్


ప్రజాశక్తి-మార్కాపురం


మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్

అధికారంలోకి వచ్చిన వెంటనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారని, నిర్వాసితులకు ప్యాకేజి విషయంలో జాప్యం తగదని.. వెంటనే వారికి పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మార్కాపురానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. సిఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలన్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కాపురం జిల్లా అంశాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే జిల్లా చేస్తామని చెప్పి... జాప్యం చేయం ఎందుకని ప్రశ్నించారు. స్థానికంగా ప్రజలు తాగునీటికి సైతం ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఆయన వెంట సిపిఎం పట్టణ నాయకులు డికెఎం రఫి, నాగరాజు ఉన్నారు.

వరద బాధితులకు రూ.15.80 లక్షల విరాళం

ప్రజాశక్తి-మద్దిపాడు


విరాళం చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే, టిడిపి నాయకులు

విజయవాడ వరద బాధితులకు మద్దిపాడు మండలం తరపున రూ.15,80,000 చెక్కును మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే బిఎన్.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఉండవల్లిలోని మంత్రి లోకేష్ గహంలో శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వరద బాధితులకు తమ వంతు సాయంగా మద్దిపాడు మండలం తరపున రూ.15,80,000 చెక్కును సిఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను మంత్రి లోకేష్ అభినందించారు. కార్యక్రమంలో బొమ్మాజీ అనీల్, టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, అడక స్వాములు, మాజీ సర్పంచి ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మండవ వెంకటస్వామి, ముప్పవరపు వీరయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న మహిళలు

కోర్టు ముందు మహిళల నిరసన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

తమ కుటుంబసభ్యులకు అలుగును పట్టుకోవడంలో గానీ, విక్రయించేందుకు ప్రయత్నించడంతో గానీ ఎలాంటి సంబంధం లేదని అలుగు కేసులో అరెస్టయిన వారి కుటుంబసభ్యులు మార్కాపురం కోర్టు ముందు శుక్రవారం నిరసన తెలిపారు. అయినా కేసులో అన్యాయంగా ఇరికించి జైలుకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్టు అధికారులు అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. జైలు నుంచి విడుదల చేయించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో దోర్నాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

మద్యం షాపులను 225 దరఖాస్తులు..

ప్రజాశక్తి-యర్రగొండపాలెం


ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు

యర్రగొండపాలెం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని యర్రగొండ పాలెం మండలంలో ఐదు షాపులు, పుల్లలచెరువు మండలంలో మూడు షాపులు, త్రిపురాంతకం మండలంలో ఐదు మద్యం షాపులకు గానూ శుక్రవారం టెండర్లకు సంబంధించిన దరఖాస్తు గడువు ముగిసే సమయానికి 225 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ సిఐ ఎస్ శ్రీనివాసులు తెలిపారు. దీంతో వ్యాపారులు పోటీ పడుతుండటంతో ప్రక్రియ ఊపందుకుందుకుందన్నారు. మద్యం దుకాణాలకు కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ నెల 14న డ్రా తీయనున్నారని తెలిపారు.

ప్రతిభకు ఉపకారం..భవితకు సోపానం

- ఎన్ఎంఎంఎస్ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం
- ఈ నెల 15 వరకు గడువు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



ప్రతిభ కలిగిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువుకు స్వస్తి చెప్పకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు జాతీయ స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తారు. అందులో ప్రతిభ చూపిన వారికి నాలుగేళ్లపాటు ఉపకార వేతనం అందుతుంది. దీని కోసం ఈ నెల 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పరీక్షలు డిసెంబరు 8న నిర్వహిస్తారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటే ఎంతో మేలు జరుగుతుంది.

రెండు విభాలుగా..

ఏడు, ఎనిమిదో తరగతి పాఠ్యాంశాల ఆధారంగా ప్రశ్నపత్రం తెలుగు, ఆంగ్ల మాధ్య మాల్లో రెండు విభాగాలుగా ఉంటుంది. తొలి విభాగంలో మానసిక, రెండో దానిలో విషయ సామర్థ్యంపై బహుళైచ్ఛిక ప్రశ్నలు అడుగుతారు. ఒక్కో విభాగంలో 90 చొప్పున మొత్తం 180 ప్రశ్నలుంటాయి. మొత్తం మూడు గంటల సమయం ఇస్తారు.

ప్రతిభ ఆధారంగా..

పరీక్షలో ప్రతిభ చూపిన వారికి తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ పూర్తయ్యే వరకు ఏటా రూ.12 వేలు ఉపకార వేతనం అందిస్తారు. తొమ్మిదో తరగతిలో 55 శాతం, పదిలో 60 శాతం, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 55 శాతం మార్కులు సాధిస్తేనే ఉపకార వేతనం ఏటా లభిస్తుంది.

వీరు అర్హులు..

2024-25 విద్యా సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా పరిషత్, నగర, పురపాలక సంఘాలు, ఎయిడెడ్, ఆదర్శ, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులు దరఖాస్తు చేసేందుకు అర్హులు. సంవత్సర ఆదాయం రూ.3.5 లక్షల లోపు ఉండాలి. ఏడో తరగతి పరీక్షల్లో జనరల్ కేటగిరి, వెనుకబడిన వర్గాలకు చెందిన వారు 55 శాతం, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 50 శాతం మార్కులు సాధించాలి. తుది ఎంపిక సమయానికి కచ్చితంగా ఎనిమిదో తరగతిలోనూ 55 శాతం మార్కులు పొంది ఉండాలి.

దరఖాస్తు విధానం..

రాష్ట్ర ప్రభుత్వ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వాటి నకళ్లు డీఈవోకి పంపాలి. జనరల్, బీసీ, కేటగిరికి చెందిన వారు రూ.100, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు రూ.50 పరీక్ష రుసుంను ఎస్‌బీఐ చలానా రూపంలో చెల్లించాలి.

ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు..

షేక్ మాలిక్ నిసార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 8వ తరగతి విద్యార్థి, యర్రగొండపాలెం



ఉపాధ్యాయులు ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు మా పాఠశాలలోనే శిక్షణ ఇస్తున్నారు. ఏఏ పాఠ్యాంశాలు చదివితే ఎన్ని మార్కులు వస్తాయో తెలియజేస్తూ తర్ఫీదు ఇస్తున్నారు. అది నాకు ఎంతోగానే ఉపయోగపడుతుది. దీంతో ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనానికి ఎంపికవుతానన్న నమ్మకం నాకుంది.

ఉపాధ్యాయులకు రుణపడి ఉంటా..

సయ్యద్ అన్వర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 8వ తరగతి విద్యార్థి, యర్రగొండపాలెం



మా పాఠశాలలో తరగతికి సంబంధించిన పాఠాలు బోధిస్తూనే ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ సమయంలో మాకొచ్చే ప్రతి సందేహానికి చక్కగా నివృత్తి చేస్తున్నారు. ప్రతి అంశాన్ని చక్కగా వివరిస్తూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తున్నారు. ఖచ్చితంగా ఉపకార వేతనానికి ఎంపికవుతానన్న నమ్మకం నాకుంది.

సద్వినియోగం చేసుకోవాలి

పి.ఆంజనేయులు, ఎంఈవో, యర్రగొండపాలెం



విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తు చేసుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందుతాయి. ఉపాధ్యాయులు దరఖాస్తు చేసిన విద్యార్థులకు తర్ఫీదు అందిస్తున్నారు. ఈసారి మండలం నుంచి ఎక్కువ మంది విద్యార్థులు ఉపకార వేతనాలకు ఎంపిక అవుతారని ఆశిస్తున్నాం..

'కళాశాల ఫీజు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు తీసుకుంటాం'

ప్రజాశక్తి - వేటపాలెం

నియోజకవర్గంలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కాలేజీకి చెల్లించాల్సిన బోధనా రుసుం చెల్లిస్తేనే పరీక్ష ఫీజు రూ.350, ఒక్కొక్క సబ్జెక్టుకు బ్యాక్లాగ్ ఫీజు కట్టాలంటే రూ.350 చెల్లించ వచ్చని కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సూచించారు. కాలేజీ ఫీజు రూ.35వేలు చెల్లించాలని చెబుతున్నారు. దీంతో విద్యార్థులు కంగు తింటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులు పరీక్ష పూజ కట్టడానికి చీరాలలోని ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లారు. కాలేజీకి ఉన్న ఫీజు బకాయిలు చెల్లించాలని కాలేజీ యాజమాన్యం సూచిస్తుంది. ఆ తర్వాత పరీక్ష ఫీజు కట్టించుకుంటామని కళాశాల అకౌంట్ సెక్షన్ అధికారులు, ప్రిన్సిపాల్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు చెప్పడంతో పరీక్ష ఫీజుకు కళాశాల ఫీజుకు సంబంధం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఫీజు రియంబర్స్‌మెంట్ విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో పడలేదని, ఈపాటికి చాలామంది సగానికిపైగా కళాశాల ఫీజులు చెల్లించారని, బ్యాక్లాగ్ పరీక్షలు ఉన్న విద్యార్థులకు వారి ఫీజులు కట్టించుకోకుండా కళాశాల ఫీజు కడితేనే పరీక్ష ఫీజు కట్టించుకుంటామని చెప్పడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క విద్యార్థి కళాశాలకు రూ.20వేలకుపైగా బకాయి ఉన్నారు. గత ప్రభుత్వంలో కళాశాల విద్యా దీవెన పడకపోవడంతో చాలా మంది విద్యార్థులు సొంత డబ్బును కళాశాలకు సగం ఫీజు జమ చేశారు. అయితే తమకు పరీక్షల వరకు అవకాశం ఇవ్వాలని, ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకునే సమయంలో మిగిలిన ఫీజు చెల్లించి తీసుకెళ్తామని, లేదా ఈ మధ్యలో ప్రభుత్వం నుంచి విద్య దీవెన వస్తే చెల్లిస్తామని, విద్యా దీవెన వచ్చినా, రాకపోయినా ఈ ఆర్థిక సంవత్సరం చివరిలోపు ఫీజు మొత్తం చెల్లిస్తామని కోరుతున్నప్పటికీ కళాశాల యాజమాన్యం అంగీకరించడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం ఫీజు కడితేనే పరీక్ష ఫీజు చెల్లి కట్టించుకుంటామని చెప్పారని విద్యార్థులు అంటున్నారు. చాలా మంది విద్యార్థినీ, విద్యార్థులు రూ.350 పరీక్ష ఫీజు కట్టాలంటే రూ.30వేలు కళాశాల ఫీజు ఎక్కడ నుంచి తేవాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విద్యాశాఖ అధికారులు, కలెక్టర్ కళాశాల్లో చర్చించి సమస్య పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ మంత్రి నాగార్జున

వైసిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నగరం

మండలంలోని దాసరిపాలెంలో ఇటీవల హత్యకు గురైన వైసిపి కార్యకర్త నున్న భూషయ్య కుటుంబానికి వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి రూ.5లక్షల చెక్కును వైసిపి జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జున నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గణేష్ ద్వారా ఆయన కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జున మాట్లాడుతూ ఆ కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిమట బాలాజీ, చెరుకుపల్లి ఎంపీపీ మతి దివాకర రత్నప్రసాద్, చిత్రాల ఒబేదు, నిజాంపట్నం కోటేశ్వరావు పాల్గొన్నారు.

బైకు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నగరం

మండలంలోని తాడివాకవారిపాలెం గ్రామం ప్రధాన రహదారి నందు శుక్రవారం మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటల సమయంలో గ్రామానికి చెందిన తాడివాక దుర్గాప్రసాద్ (41) తన పొలంలో కలుపు మొక్కలు తీయిస్తూ రోడ్డు మార్జిన్‌లో కూర్చుని ఉండగా ఎపి 39 డిజె 5091 మోటార్ సైకిల్ డ్రైవర్ తన వాహనంను అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ కూర్చున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో గాయాలపాలయ్యాడు. వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంఘటనపై మృతుని భార్య తాడివాక దీపిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బండ్ల భార్గవ్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తి ఎవరనే అంశంపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

అమలులోకి రాని మంత్రి ఆదేశాలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

వంట నూనెలను తగ్గింపు ధరలకు దుకాణాల్లో శుక్రవారం నుండి విక్రయిస్తారని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. లీటర్ పామోలిన్ ధర రూ.110, లెటర్ సన్ ఫ్లవర్ నూనె రూ.124లకు దుకాణాల్లో విక్రయిస్తారని ప్రకటించారు. కానీ మంత్రి ఆదేశాలు కార్యరూపం దాల్చలేదు. కొన్ని సామాజిక మాధ్యమాల్లో దుకాణాల్లో అని, మరి కొన్ని సామాజిక మాధ్యమాల్లో రేషన్ దుకాణాల్లో అని ప్రకటన వచ్చింది. దీంతో ప్రజలు రేషన్ దుకాణాల వారిని నూనెలు వచ్చాయాని వాకబు చేస్తున్నారు. అయితే తెల్ల రేషన్ కార్డుదారులకు అన్ని దుకాణాల్లో తక్కువ ధరకు అక్టోబర్ నెల ఆఖరి వరకు పంపిణీ చేస్తామని మంత్రి ప్రకటించిన కొంత మంది దుకాణాల వారిని అడగగా తమకు ఏమి సమాచారం లేదని తెలిపారు. హోల్ సేల్ దుకాణదారులు వారు నూనె ధరలను తగ్గించి ఇవ్వకుండా తాము ఎలా ఇవ్వగలమని దుకాణ దారులు తెలిపారు. ఇప్పటికైనా మంత్రి ప్రకటన త్వరగా కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని రేణింగవరంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 20ఏళ్ల క్రితం గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణాన్ని మొదలు పెట్టారు. గతేడాది నిర్మాణం పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవింద కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని పతకమూరి వీరభద్రా చారి ఆయన కుమారులు ప్రసన్న ఆంజనేయులు సారథ్యంలో నిర్వహించారు.

బాలికా సంరక్షణ సామాజిక బాధ్యత



వేటపాలెం సభలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ పిడి కె ఉమ

ప్రజాశక్తి - వేటపాలెం

భవిష్యత్తు వైపు ఆడపిల్లల చూపు అనే నినాదంతో ముందుకు సాగాలని ఐసిడిఎస్ పిడి కె ఉమా అన్నారు. మండలంలోని ఐసిడిఎస్ సమావేశ హాలులో అంతర్జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల సంరక్షణకు సామూహికంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. బాలికలు దీనస్థితిలో ఉన్నప్పుడు ప్రతి ఒక్కళ్ళు సోషల్ రెస్పాన్స్ కలిగి ఉండాలని సూచించారు. బాధిత బాలికలకు భరోసా అందించే విధంగా ఐదు రకాల పథకాలను కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాలికలకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు ఉజ్వల హోమ్స్‌లో ఐదు రోజులపాటు వసతి కల్పించినట్లు వివరించారు. వారికి అవసరమైన వైద్య, ఆరోగ్య, ఆర్థిక తోడ్పాటు అందించేందుకు అధికారులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాలేజీ విద్యార్థులకు సైబర్ పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని అన్నారు. ముందుగా బేటి బచావో బేటి పడావో నినాదాలతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో డిస్టిక్ చైల్డ్ ప్రొడక్ట్ ఆఫీసర్ పి పురుషోత్తమరావు, డిస్టిక్ కో ఆర్డినేటర్ బి సురేంద్ర, ప్రొటక్షన్ ఆఫీసర్ కృష్ణ, డిసిపిఓ బి సునంద, ఎల్సిపిఓ మౌనిక, అడ్మిషన్ ఆఫీసర్ ఉషా, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ లీలావతి, పుష్పావతి, కె ప్రసన్న, ఎ శేషమ్మ పాల్గొన్నారు.

కర్లపాలెం : సమ సమాజ స్థాపనకు బాలిక విద్య తోడ్పడుతుందని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసురావు అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక లంక కాలవ కట్టపై ఉన్న గిరిజన బాలికలకు నోటు పుస్తకాలు, ఆహార పదార్థాలు శుక్రవారం అందజేశారు. ఆరోగ్యవంతమైన సమాజానికి అందరు కృషి చేయాలని అన్నారు. పరమానంద కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టేందుకు అందరు కృషి చేయాలని అన్నారు. నోటు పుస్తకాలు, పెన్సిల్లు, పెన్నులు, రొట్టెలు అందించారు.

ఇంకొల్లు : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఐసిడిఎస్ కో ఆర్డినేటర్ ఝాన్సీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలను బాలలతో సమానంగా తల్లిదండ్రులు పెంచాలని అన్నారు. చిన్ననాటి నుంచే విద్యా బుద్ధులు నేర్పాలని అన్నారు. ఆడపిల్ల అన్న చిన్నచూపు చూడరాదని అన్నారు. మానసిక పరిస్థితి మెరుగుపడేలా బాహ్య ప్రపంచంలో ఉండేవిధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని జాగార్లమూడి గ్రామంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా వసతి గృహ విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. సూపర్ వైజర్ సూజాత మాట్లాడుతూ ఆడ పిల్లలను మగ పిల్లలతో సమానం పెంచాలని అన్నారు. ఆడ పిల్లలు అన్ని రంగాల్లో ఎదుగుతున్నారని అన్నారు. అనంతరం మానవ హారం ఏర్పాటు చేశారు. ఆడ పిల్లను పుట్టనిద్దాం, ఆడ పిల్లను రక్షిదాం, ఆడ పిల్లను ఎదగనిద్దాం, ఆడ పిల్లను చదివి ద్దాం అనే నినాదాలు చెశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాతమ్మ, సునీత, ఆయాలు కోటమ్మ, బుల్లి మరియమ్మ, అంగన్వాడీ కేంద్రాలా పరిధిలోని కిషోర్ బాలికలు పాల్గొన్నారు.



నోటు బుక్స్ పంపిణీ చేస్తున్న రెడ్‌క్రాస్ కర్లపాలెం ప్రతినిధులు



యద్దనపూడిలో బాలికాదినోత్సవ మానవహారం



మాట్లాడుతున్న హెల్ప్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్

ఎయిడ్స్ నివారణే లక్ష్యంగా అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిపై సమాజంలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందనే లక్ష్యంతో రాష్ట్రంలో జీరో స్థాయికి తీసుకెళ్ళి 2030 నాటికి ఒక్క హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల కేసు నమోదు కాకుండాచేయాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ 8వారాల పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు హెల్ప్ స్వంచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డ్కెరెక్టర్ బివి.సాగర్ పేర్కొన్నారు. 2వ వారం హెచ్ఐవిపై అనుమానాలు అపోహలు, 3వ వారం హెచ్ఐవి సంక్రమించే రిస్క్ అవగాహన, సేవల ప్రచారం, 4వ వారం జాతీయ టోల్ ఫ్రీ1097పై అవగాహన, 5వ వారం సురక్షిత లైంగిక అలవాట్లు, కాడోమ్ వాడకపై ప్రచారం, 6వ వారం ఎస్‌టిఐ నివారణ, చికిత్స, 7వ వారం మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగం వలన కలుగు నష్టాలుచ 8వ వారం స్టిగ్మా, వివక్షత అనే ఎనిమిది అంశాలపై గత ఆగష్టు 12నుండి నుండి శుక్రవారం వరకు రెండు నెలలు మీకు తెలుసా? కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, బాపట్ల, ప్రకాశం జిల్లాల హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ సంస్థల సమన్వయంతో ఈ 8 వారాలు హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలన, ప్రజలకు అవగాహన కల్పించే 163 అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. ఇంటి, ఇంటికి కరపత్రాలు, గోడ పత్రికల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. హెల్ప్ కార్యాలయంలో ఎనిమిద వారాల్లో చేసిన అవగాహన కార్యక్రమాలను శుక్రవారం ఆయన వివరించారు. తమను ప్రోత్సహించి, తమకు సూచనలు, సలహాలు ఇచ్చిన ఎపి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారలకు, ప్రకాశం, బాపట్ల కలెక్టర్లకు, ప్రకాశం, బాపట్ల జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులుకు, ఎయిడ్స్ నియంత్రణ సంస్థల క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్లు సయ్యద్ జాని భాష, పి కిరణ్, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాప అధ్యక్షులు, చైర్మన్ ఎన్‌విఎస్ రామమోహన్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీస్ అధికారులకు, ప్రభుత్వ, ప్రవేటు కళాశాల యాజమాన్యాలు, ప్రజా ప్రతినిధులు, వైద్య అధికారులు, కాటన్, మిర్చి, గ్రానైట్ కంపెనీల యాజమాన్యాలు, ఐసిటిసి కౌన్సిలర్లు, హెల్ప్ టిఐ క్షేత్రస్థాయిలో సిబ్బందయిన ఎఎన్ఎం రాధ, ఎంఇఎ బి భార్గవ్, ఒఆర్‌డబ్ల్యులు కె దుర్గ, ఎం మల్లీశ్వరి, కె క్రిష్ణవేణి, కరుణ, శ్రావణి, రూతు, పీర్ ఎడ్యుకేటర్స్ కృషి చేశారు. రాబోయే రోజుల్లో అందరి భాగస్వామ్యంతో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వ, ప్రవేటు సంస్థలు భాగస్వామ్యం చేసుకొని, విశ్రమించకుండా అవగాహన కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఆగి ఉన్న ట్యాంకర్‌ను ఢీకొన్న లారీ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - మేదరమెట్ల

ఆగి ఉన్న ఖాళీ ఆక్సిజన్ ట్యాంకర్‌ను గుద్దుకోవడంతో లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మండలంలోని కోరిసపాడు ఫ్లై ఓవర్ వద్ద ఆగి ఉన్న టాంకర్‌ను బీహార్, పాట్నా కు చెందిన లారీ ఢీ కొట్టింది. ప్రమాదంలో లారీ డ్రైవర్ దిలీప్ పాస్వాన్ (43) అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి మేదరమెట్ల ఎస్ఐ ఎస్‌కె రఫీ చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన మృతదేహాన్ని అతి కష్టం మీద బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.



మృతదేహాన్ని బయటకు లాగుతున్న దృశ్యం

శనగల్లో రైతులకు రాయితీ సున్నా..

- పేరుకే రైతుకు సబ్సిడీ - కాంట్రాక్టర్లు, అధికారులకే ప్రయోజనం



శెనగలు నూర్పిడి చేస్తున్న రైతులు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ప్రభుత్వం శనగ సాగు చేసే రైతులకు, సబ్సిడీలో రాయతీ విత్తనాలు అందించే కార్యక్రమంలో భాగంగా రైతులకు రబి సీజన్లో సెనగ విత్తనాలు అందించటానికి రాయతీ విత్తనాల నమోదు ప్రక్రియకు వ్యవసాయ శాఖ విడుదల చేసింది. అయితే ఈ రాయితీ తీసుకోవటానికి రైతులు ఎవరూ ముందుకు వచ్చే పరిస్థితి లేదు. శనగలు వ్యవసాయ శాఖ నిర్ణయించిన ధర చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే. వ్యవసాయ శాఖ నిర్ణయించిన ధర రైతులు వద్ద కొనుగోలు చేస్తే రైతులకు ప్రయోజనం ఉంటుంది. రాయితీ పోను రైతుకు సబ్సిడీపై ఇచ్చే శనగల ధర బయట మార్కెట్ కంటే రూ.300 నుంచి రూ.400 అదనంగా ఉంది. రాయితీ పోను బయట మార్కెట్ ధరలో శనగలు పలికే ధర ఉంది. ప్రభుత్వాలు ఏవైనప్పటికీ రైతుల పేర్లు చెప్పుతూ రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పటమే తప్ప ఆచరణలో మాత్రం అది తూచ్ అంటుంది. వైసీపీ ప్రభుత్వం హయాంలో అయినా టిడిపి ప్రభుత్వలో అయినా రాయతీ విత్తనాల విషయంలో ఇరువురు ఒకటే అన్నట్లు ఉంది. రైతుల పేరు చెప్పి దోచుకుని కాంట్రాక్టులకు, అధికారులకు లబ్ధి చేకూర్చే ప్రయోజనం లానే తీరు ఉంటుంది.

జేజేలు ఎర్రశెనగల ధర రాయితీ

ప్రస్తుతం బయట మార్కెట్లో జెజె లెవెన్ ఎర్రశెనగల ధర రూ.6800 నుంచి రూ.7వేల లోపే పలుకుతుంది. ఇది ప్రస్తుతం ధర. శనగల నూర్పుడీ సమయంలో చూస్తే క్వింటాలు రూ.5400 నుంచి రూ.5800లోపే పలికింది. గత జులై, ఆగస్టు నెలలో రూ.7200 పలికింది. అయితే మళ్లీ ఒక 20రోజుల నుంచి ధర తగ్గి రూ.6700 ఉంది. వ్యవసాయ శాఖ, ప్రభుత్వ రాయితీ ప్రకారం ప్రస్తుతం ఎర్ర శనగధర 25శాతం రాయితీ పోను క్వింటాలు రూ.7400గా నిర్ణయించారు. అదే ప్రభుత్వం అసలు ధర చూస్తే రూ.9400 చూపించారు. బయట మార్కెట్ కంటే రూ.600 నుంచి రూ.700 క్వింటాకు ఎక్కువగా రాయితీ ధర ఉంది.

రాయితీపై తెల్ల సెశనగలు

కాక్టు లాంటి తెల్ల శనగలు ప్రస్తుతం బయట మార్కెట్లో రైతుల వద్ద కొనుగోలు చేయాలంటే ప్రైవేటు వ్యాపారులు క్వింటా రూ.9వేల నుంచి రూ.9100లోపే కొనుగోలు చేస్తున్నారు. శనగల నూర్పుడీ సమయంలో రూ.8500 పలికినప్పటికీ ఇటీవల 45రోజుల క్రితం చూస్తే ధర పెరుగుతూ రూ.10400 వరకు పెరిగింది. అయితే మళ్లీ క్రమేపి ఆ ధర తగ్గుతూ ఇప్పుడు రూ.9200 మించి కొనడంలేదు. రాయితీ శనగల విషయంలోకి వచ్చేసరికి ప్రభుత్వం రూ.12,400 నిర్ణయించింది. 25శాతం రాయితీపోను క్వింటా రూ.9100కు ప్రకటించింది. రాయితీ పోయిన కూడా ప్రభుత్వం రైతులకు ఇచ్చే ధర, మార్కెట్ ధర ఒకే రకంగా ఉంది. రాయితీ శనగలకు రైతులు విముఖత చూపుతున్నారు.

గిరిజన ప్రాంతాల్లో 90 శాతం రాయితీ

ప్రభుత్వం వ్యవసాయ శాఖ గిరిజన ప్రాంతంలో రబి సాగు కింద శనగ సాగుచేసే రైతులకు 90శాతం రాయితీ ప్రకటించింది. 10శాతం మాత్రమే డబ్బు చెల్లించాల్సి వస్తుంది. వాళ్లకి ధర ఎంతైనా సబ్సిడీ 90శాతం ఉంది. కాబట్టి ప్రయోజనం ఉంటుంది. అక్కడ రైతుల రాయితీ పేరు చెప్పి దళారులే దండుకునే ప్రక్రియ కొనసాగుతుంది.

అధికారులు, కాంట్రాక్టర్లకే ప్రయోజనం

విత్తనాల రాయితీ రైతుల కన్నా అధికారులు, కాంట్రాక్టర్లకే ఎక్కువ ప్రయోజనంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. విత్తనాల పేరుతో సరఫరా చేసే గుతే దారులకు, వాటిని విక్రయించే అధికారులకు ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. వారితో పాటు తెరచాటునున్న రాజకీయ నాయకులకు ప్రయోజనం కలుగుతుందనడంలో సందేహం లేదు. పేరుకు రైతు ప్రభుత్వాలని చెబుతున్నప్పటికీ రైతులను దోచుకోవటంలో అధికారంలో ఉన్న పార్టీల తీరులో మార్పులేదని ఆరోపిస్తున్నారు. ఎపి సీడ్స్ టెండర్ల ద్వారా పిలిచి కాంట్రాక్టర్ల నుంచి విత్తనాలు సేకరిస్తారు. బయట మార్కెట్లో రైతుల వద్ద క్వింటా రూ.6,100 కొనుగోలు చేస్తే వాటిని వ్యాపారులు రైతులు వద్ద టెండర్ దారులు కొనుగోలు చేసి క్లీనింగ్ చేసి విత్తన శుద్ధి చేసి, 25కేజీల ప్యాకింగ్ చేసి ఎపి సీడ్స్‌కు సరఫరా చేస్తారు. ఈ విధానం అంతా కొనసాగినప్పటికీ క్వింటాకు సగటున రూ.200 మించి ఖర్చు కాదు. ప్రభుత్వం సంబంధిత కాంట్రాక్టు దారులకు ఆలస్యంగా డబ్బులు చెల్లించినప్పటికీ మరో రెండు వందలకు మించి కింటాకు ఖర్చు కాదు. ఈ లెక్కన క్వింటాకు సగటున రూ.600 అదనంగా ఖర్చులు కలుపుకుంటే రూ.6600లోపే అవుతుంది. అదే రైతుల వద్ద మొదట్లో ధర తక్కువగా ఉన్నప్పుడు కొనుగోలు చేస్తే ఎర్ర సెనగలు క్వింట రూ.6వేలకు మించి ఖర్చు కాదు. వ్యవసాయ శాఖ జెజె సెనగల మార్కెట్ ధర రూ.9400 నిర్ణయించారు. ఈ లెక్కన ప్రస్తుతం బయట మార్కెట్లో అమ్ముతున్న దానికంటే రూ.3వేలు అదనపు ధరలు నిర్ణయించారు. కాంట్రాక్టర్ల ప్రాసెస్ ఖర్చులు, వడ్డీ వంటి అన్నీ ఖర్చులు కలుపుకున్న రూ.వెయ్యి అవుతుంది. ఈ ధర పడదు. కానీ ప్రభుత్వం మాత్రం క్వింటాకు రూ.3వేలు అదనపు లెక్క వేశారు. అదనపు సొమ్మంతా ఎవరికి చెందుతుంది? ఈ అదనపు సొమ్మంతా తెర వెనుకనున్న రాజకీయ నాయకులకు, విత్తనాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లు, నిర్ణయించిన అధికారులకే వివిధ రూపాల్లో దక్కుతుందనటంలో సందేహం లేదు.

దేవాలయాలే టార్గెట్‌గా దొంగతనాలు

ప్రజాశక్తి - పర్చూరు



దేవాలయంలో చోరీ జరిగిన దృశ్యం

మండలంలో దేవాలయాల కేంద్రంగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. గురువారం అర్థరాత్రి మండలంలోని కొత్తపాలెం, బోడవాడ గ్రామాల్లోని ఆలయాల్లో ఏకకాలంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. కొత్తపాలెం పోలేరమ్మ ఆలయ ప్రధాన ద్వారం, హుండీ తాళాలు పగులగొట్టి రూ.30వేల నుండి రూ.40వేల వరకు నగదుని తీసుకెళ్లినట్లు గ్రామస్థుల చెబుతున్నారు. గ్రామంలో కొన్ని రోజుల క్రితం అమ్మవారి కొలుపులు నిర్వహించారు. కొలుపులకు వచ్చిన భక్తులు, బంధువులు అమ్మవారికి ఎక్కువ మొత్తంలో విరాళాలు సమర్పించుకున్నారు. దానితో పాటు గ్రామంలో ప్రస్తుతం దసరా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. దీంతో హుండీలో ఆదాయం ఎక్కువగా ఉంటుందని గ్రహించిన దొంగలు రెక్కీ నిర్వహించి దొంగతనానికి పాల్పడినట్లు గ్రామస్థులు అనుమానిస్తున్నారు. చిన్న బోడవాడ గ్రామంలోని రామాలయంలో గురువారం అర్ధరాత్రి దొంగలు హుండీని పగలగొట్టారు. డబ్బులు లేకపోవడంతో హుండీని దేవాలయం బయట పడేసి వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఇంకొల్లు మండలం పావులూరు, ఇడుపులపాడు గ్రామాల్లోని దేవాలయాల్లో ఇటీవల దొంగలు హుండీలో ఉన్న డబ్బులు ఎత్తుకెళ్లడంతో పోలీసులు సీసీ పుటేజీలను పరిశీలించే పనిలో ఉన్నారు. దేవాలయాల్లో ఇలాంటి దొంగతనాలు జరగకుండ పోలీసులు గట్టి నిఘాని ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

శరన్నవరాత్రి వేడుకలు

ప్రజాశక్తి - అద్దంకి

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు మహిషాసుర మర్ధినీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శించుకున్నారు. ఆలయ కమిటి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు వితరణ జరిపారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ ఊటుకూరి రామకోటేశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షు లు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి హనుమంతరావు, కోశాధికారి నేరెళ్ల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోకూరి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. ధనవంతరి దత్త పాదుకా క్షేత్రంలో 9వ రోజు స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో శ్రీ మహిషాసుర మర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

వేటపాలెం : స్థానిక రాజలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. కల్పవృక్షం వాహనంతో శుక్రవారం గ్రామోత్సవం చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన అధ్యక్షులు పొగడదండ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు, దసరా ఉభయ దాతలు, దసరా శాశ్వత ఉభయ దాతలు, శ్రీ వెంకటేశ్వర యువజన సంఘం, కమిటీ సభ్యులు, భక్తులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. భీమ్లా నాయక్ అను సాంఘిక నాటకం ప్రేక్షకులను అలరించింది. ఉభయ దాతలు తులసి పవన్ కుమార్ ధర్మపత్ని షణ్ముఖ లక్ష్మీ సాయి ఇషాన్, ఆదిత్య భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సాయిని లక్ష్మీనారాయణ, బాణాల ఉమామహేశ్వరరావు, కార్యదర్శి అందే రవికుమార్, సహా కార్యదర్శులు రంగిశెట్టి సాంబశివరావు, అందే శ్రీనివాసరావు, కోశాధికారి పొగడదండ వెంకటరమణ, పొగడదండ వెంకటేశ్వర్లు, నున్న రోశయ్య, పల్లక సత్యనారాయణ, అందే కృష్ణ, సాబినేని లలిత బాబు, గోపు ఏడుకొండలు, కాయల వెంకటరావు, యదా సుబ్బయ్య, బాణాల రాజారావు, పల్లక రామకృష్ణ, గోపి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వర్షపు నీటిలోనే విట్టాలేశ్వర నగర్ కాలనీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు



భట్టిప్రోలు విటాలేశ్వర నగర్ కాలనీలో నిలిచిన వర్షపు నీరు

గత 25ఏళ్ల క్రితం భట్టిప్రోలులో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో నిరుపేదలకు స్థలాలు ఇవ్వడం ద్వారా విటలీస్వర నగర్ కాలనీ ఏర్పడింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలనీ వరద నీటిలో మునిగింది. ఇప్పటికీ వర్షపు నీటితో ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. గత నెల రోజుల నుండి కాలనీలో వర్షపు నీరు చుట్టుముట్టి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురిచేస్తుంది. రహదారులు సైతం నీట మునిగి ప్రజలు ఇంటిలో నుండి అడుగు బయట పెట్టాలంటే నీటిలోనే తిరగవలసిన దుస్థితి ఏర్పడు తుందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ఈ కాలనీలో రహదారుల నిర్మాణానికి అప్పటి మంత్రి నక్కా ఆనందబాబు చొరవతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు ఏర్పాటు చేశారు. అనంతరం ప్రభుత్వం మారడంతో వైసిపి పాలనలో ఈ రహదారులను పట్టించుకోకపోవడంతో అదే రీతిలో ఉండిపోయింది. ప్రత్యేక వర్షా కాలంలో వర్షపు నీటితోనే నిండుకుంటున్నాయి. సిసి రహదారులకు కేవలం ఏర్పాటు చేయడంతో స్థలాల లబ్ధిదారులు ఒక్కొక్కరుగా గృహ నిర్మాణాలను చేపట్టుకున్నారు. కానీ కీవాల్ నిర్మాణానికే పరిమితమైన విటలేశ్వర్ నగర్ కాలనీ ప్రజలు మాత్రం అప్పటి నుండి సుమారు మూడు నెలలు పాటు వర్షపు నీటిలోనే తిరగాల్సిన పరిస్థితి ఏర్పడు తుందని వాపోతున్నారు. దీని కారణంగా రోజుల తరబడి నీరు నిల్వ ఉండటంతో ఆ నీటిలో తిరిగితే బ్యాక్టీరియా వైరస్ ఏర్పడింది. కాళ్లు బొబ్బలు రావడం దురదలు పుట్టటం వంటి వ్యాధులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక నిత్యం గృహాలను వర్షపు నీరు చుట్టుముట్టి ఉండటంతో దోమలు వృద్ధి చెంది అంటువ్యాధులకు కారణం అవుతున్నాయని కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు.

వర్షపు నీటిని మళ్లించేందుకు అవకాశం ఉన్నా చర్యలేవీ

విఠలేశ్వర నగర్ కాలనీలో వర్షపు నీటితో పాటు గ్రామంలో చుట్టుపక్కల వర్షపు నీరు మురుగు నీరు కలిసి ఈ కాలనీకి చేరుతుంది. లోతట్టు ప్రాంతంగా ఉన్న కాలనీలో నీరు బయటకు మళ్ళించేందుకు సమీపంలోని వెల్లటూరు ఛానల్ ఉండటంతో ఇబ్బందికరంగా మారింది. నిల్వ ఉన్న వర్షపు నీటిని బయటకు తరలించడానికి పల్లెటూరు ఛానల్‌ను సాగునీరు నిలుపుదల చేసి కాలనీలో నుండి ఛానల్‌కు ఉన్న తూము ద్వారా నీటిని బయటకు మళ్లించి తదుపరి సాగునీరు విడుదల చేసే సమయంలో తూములను నీరు రాకుండా భద్రపరిస్తే కాలనీలోకి నీరు ప్రవేశించదు. కానీ అధికారులు మాత్రం నీటిని తగ్గించి కాలనీలో నీటిని బయటికి తరలించినప్పటికీ ఆ తూములను మూసి వేయకపోవడంతో సాగునీరు విడుదల కాగానే కాలువలో నీరు తిరిగి కాలనీలోకి ప్రవేశిస్తుందని కాలనీ వాసులు చెబుతున్నారు. కనీసం పంచాయతీ అధికారులు కూడా కాలనీ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సుమారు 400 మంది లబ్ధిదారుల వల్ల ఈ కాలనీలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో పంచాయతీ పాలకవర్గం విఫలమైందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి కాలనీని చుట్టి ముట్టిన వర్షాపు నీటిని బయటికి మళ్ళించి అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరుచున్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ నరేంద్ర వర్మ

ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని గెలిపించుకోవాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బాపట్ల

ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల తెలుగుదేశం పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించుకోవాలని శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ కోరారు. స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఐదేళ్ళు వైసిపి అరాచకాలను భరించిన ప్రజలు వైసిపిని సాగనంపి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని అన్నారు. 120 రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం అహర్నిశలు ప్రజల బాగు కోసం, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని తీసుకువెళ్ళాలని కృషి చేస్తుందన్నారు. ప్రజల పరిస్థితులు, సమాజంపై అవగాహన ఉన్న పట్టభద్రులు కూటమి అభ్యర్థిగా తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తనను అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరికి ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో మాజీ ఎంఎల్‌సి రామకృష్ణ, టిడిపి అధ్యక్షులు సలగల రాజశేఖర బాబు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న దామచర్ల జనార్ధన్

జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

- ఒంగోలులో టేబుల్ టెన్నీస్ టోర్నీ నిర్వహణ అభినందనీయం
- పోటీలను ప్రారంభించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టేబుల్ టెన్నిస్ క్రీడలో క్రీడాకారులు నైపుణ్యాలను మెరుగుపరచుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు ఆకాంక్షించారు. ఒంగోలు మినీ స్టేడియంలో ఎపి రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. మినీ స్టేడియం చేరుకున్న ఎమ్మెల్యే దామచర్లకు ఎపి టేబుల్ టెన్నిస్ ప్రకాశం జిల్లా అధ్యక్షురాలు, ఎజె సొల్యూషన్స్ ఎమ్‌డి ప్రియ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల కొద్దిసేపు టేబుల్ టెన్నిస్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందన్నారు. శారీరక, మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయన్నారు. టేబుల్ టెన్నిస్ క్రీడకు ఒలింపిక్స్‌లో స్థానం ఉండటంతో క్రీడాకారులు వారి నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని అలవరచుకోవాలన్నారు. తద్వారా జీవితంతో కూడా విజయం సాధిస్తారన్నారు. క్రీడాకారులు టోర్నమెంట్‌లో మంచి నైపుణ్యం ప్రదర్శించి వారి జిల్లాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఎపిటిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.విశ్వనాథరావు మాట్లాడుతూ ఒంగోలులో మూడు రోజుల పాటు జరిగే పోటీలలో 360 మంది క్రీడాకారులు పాల్గొంటారని, వీరంతా వివిధ కేటగిరిలలో తలపడతారన్నారు. నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎపిటిటిఎ రాష్ట్ర చైర్మన్, ఆయుష్ వైద్యులు డాక్టర్ ఎస్.కిషోర్ కుమార్ టేబుల్ టెన్నిస్ క్రీడలో మంచి అవకాశాలు ఉన్నాయని, క్రీడలో క్రీడాకారులు రాణించాలన్నారు. ఎపిటిటిఎ జిల్లా అధ్యక్షురాలు ఏజె సొల్యూషన్స్ ఎమ్‌డి ప్రియా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ఒంగోలు నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టేబుల్ టెన్నిస్ కోచ్‌లు, అఫిషియల్స్, నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గుత్తా రవీంద్ర నాథ్, చీఫ్ కోచ్ జి.రాజ రాజేశ్వరి, టిడిపి నాయకులు వేమూరి మాల్యాద్రి, కార్పొరేటర్లు చింతపల్లి గోపిచంద్, బండారు సత్యం, ఉపాధ్యక్షులు ఎమ్‌డి హాజీరా భేగం, కార్యదర్శి రవి బాబు, జలీల్, రామారావు, నరహరి, జైబీమ్ కిరణ్, వలి పాల్గొన్నారు.

రెవెన్యూ సిబ్బంది చేతివాటం.!

- ఇద్దరికీ హక్కులు కల్పించిన వైనం..
- ముదిరిన స్థల వివాదం..
- ఆందోళనలో బాధిత స్థల యజమాని..

ప్రజాశక్తి-మార్కాపురం

రెవెన్యూ శాఖ సిబ్బందిలో కొందరు చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా హక్కుదారులకు తీవ్రనష్టం జరుగుతోంది. ఒకరి స్థలంలో ఇంకొకరికి హక్కులు కల్పించడంతో స్థలం వివాదస్పదంగా మారింది. ఖరీదైన స్థలం కావడంతో పంతాలకు పోతున్నారు. మార్కాపురం మండలంలోని గజ్జలకొండ గ్రామం ఈ అక్రమానికి వేదికగా నిలిచింది.!

మార్కాపురం మండలం గజ్జలకొండ గ్రామ పంచాయతీలో పలు గ్రామాలు ఉన్నాయి. వాటన్నింటికీ పంచాయతీ కేంద్రం గజ్జలకొండ. అక్కడ స్థలాల రేట్లు అధికంగా ఉన్నాయి. గజ్జలకొండ సెంటర్‌లో వ్యాపార అవసరాలకు ఉపయోకరంగా ఉన్న స్థలం గ్రామ కంఠం పరిధిలో ఉంది. సర్వే నెంబరు 265లో 238 చ.గ. స్థలంలో అదే గ్రామానికి చెందిన సింది లింగోజిరావు అనుభవంలో ఉన్నాడు. చాలా ఏళ్లుగా లింగోజిరావు ఆ స్థలానికి హక్కుదారుడనేది ఆ గ్రామంలో ఎవరిని అడిగినా చెబుతారు. సిందె వెంకటేశ్వరరావు అనే వ్యక్తి నుంచి సిందే లింగోజిరావు గతంలో కొనుగోలు చేయడం జరిగింది. లింగోజిరావు ప్రస్తుతం ఆ స్థలానికి అనుభవదారుడిగా ఉన్నారు. ఈ స్థలంలో రేకుల షెడ్లు నిర్మించాడు. నిర్మించి కూడా చాలా కాలం జరిగింది. లింగోజిరావు ఆ పంచాయతీకి పన్నులు చెల్లిస్తున్నాడు. విద్యుత్ మీటర్లు కూడా తనపేరుతో ఉన్నాయి. ఆ స్థలంలో అనుభవంలో ఉన్నట్లు లింగోజిరావు సర్వేయర్ వద్ద నుంచి అనుభవ సర్టిఫికెట్ పొందాడు. ఆ స్థలానికి హక్కుదారుడు లింగోజిరావు అంటూ విఆర్‌ఓ కూడా సర్టిఫికెట్ ఇచ్చాడు. రెవెన్యూ సిబ్బంది అంతటితో ఆగలేదు. కొంతకాలం తరువాత కదం వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి కూడా లింగోజిరావు మాదిరిగా సర్వేయర్ సర్టిపికెట్, విఆర్‌ఓ ద్వారా సర్టిఫికెట్ పొందాడు. ఖరీదైన స్థలం కావడంతో ముడుపులు ముట్టచెప్పడంతో అక్కడి రెవెన్యూ సిబ్బంది ఈ అక్రమానికి పాల్పడినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. అక్రమంగా హక్కులు పొందిన కదం వెంకటేశ్వర్లు ఆ స్థలాన్ని గుట్టుచప్పుడు కాకుండా గత నెల 26వ తేదీన అదే గ్రామానికి చెందిన ఓ పెద్ద మనిషికి ఏకంగా రిజిస్ట్రేషన్ చేశాడు. ఈ విషయం కాస్తా బయటకు పొక్కింది. అప్పటి వరకు హక్కుదారుడుగా ఉన్న లింగోజిరావు విషయం తెలుసుకుని లబోదిబోమన్నాడు. తనకున్న ఏకైక ఆస్తి కూడా అదేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తనకు జరిగిన అన్యాయాన్ని గ్రామస్తులకు వివరించారు. పార్టీలకు అతీతంగా లింగోజిరావుదే ఆ స్థలం అని అండగా నిలబడుతున్నారు. ఆ గ్రామ రెవెన్యూ సిబ్బంది చేతివాటం ఫలితంగా లింగోజిరావుకు అన్యాయం జరుగుతోందని ఉన్నతాధికారుల వద్ద బాధితుడితో పాటు గ్రామస్తులు వివరించారు.



వివాదాస్పద స్థలం ఇదే..

వాస్తవానికి గ్రామ కంఠం స్థలంలో హక్కులు కల్పించే అధికారం పంచాయతీ కార్యదర్శికి ఉంటుంది. గజ్జలకొండలో మాత్రం రెవెన్యూ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారు. ముడుపులు ఇవ్వడంతో తమ పరిధి కాకపోయినా హక్కులు కల్పించారు. ఈ హక్కులనే నమ్ముతూ ఎలాంటి విచారణ చేయకుండా రూ.50 లక్షల విలువ చేసే ఆస్తిని మార్కాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. ఆ స్థలంలో రేకుల షెడ్లు ఉన్నాయి. కానీ ఖాళీ స్థలం కింద రిజిష్టర్ చేశారు. కనీసం రిజిస్ట్రేషన్ సిబ్బంది కూడా విచారణ చేయకుండా ఈ విధంగా తప్పుడు ధృవపత్రాలతో ఎవరి ఆస్తులనైనా ఇలాగే రిజిస్ట్రేషన్ చేస్తారా.? అని ప్రజలు విస్తుపోతున్నారు. ఈ అక్రమంపై జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపడితే ఆ స్థలానికి హక్కుదారులు ఎవరో తేలనుంది.

ప్రజలకు దసరా శుభాకాంక్షలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా ప్రజలకు, అధికారులకు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, జిల్లా ఎస్పీ తుషార్‌డూడి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయాలకు చిహ్నమైన ఈ విజయదశమి అన్ని రంగాల్లో అందరికీ విజయం చేకూరాలని, అందరూ సుఖసంతోషాలతో దసరా పర్వదినాన్ని జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. దసరా వేడుకల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా పోలీస్‌లతో పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశామని తెలిపారు. దసరా ఉత్సవాలు జరిగే దేవాలయాలు, నవరాత్రి ఉత్సవాలు జరిగే అమ్మవారి ఆలయాలు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకొని.. ఆ ప్రదేశాలపై నిఘా ఉంచి ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.

భారీవర్షానికి మునిగిన పోతినవారిపాలెం చప్టా

రాకపోకలకు అంతరాయం

ప్రజాశక్తి-కారంచేడు

కారంచేడు మండలం పోతినవారి పాలెం గ్రామం వద్ద ఉన్న ప్రధాన రహదారి చప్టా వరద ముంపునకు గురైంది. స్థానికంగా గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షంతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వరద నీరు చేరడంతో ఈ చప్టా పూర్తిగా మునిగిపోయింది. శనివారం నాడు తెల్లవారుజామున నుంచి వరద ఉధృతి పెరిగి చప్టాపై మూడు అడుగుల పైగా నీరు చేరడంతో ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ గ్రామం మీదుగా ఇంకొల్లు, నూతలపాడు, వంకాయలపాడు , దగ్గుబాడు గ్రామాలకు వెళ్లాలంటే ఇదే ప్రధాని రహదారి. ప్రస్తుతం వరద నీరు రావడంతో ప్రయాణికులంతా పది కిలోమీటర్లు చుట్టూ తిరిగి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దశాబ్దాల కాలం నుండి వరదలు వచ్చి చప్టా మునిగిపోతున్నా కూడా అధికారులు గానీ, నాయకులు గానీ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా చప్టా స్థానంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరుతున్నారు.




పోతినవారిపాలెం చప్టా

వరద బాధితుల కోసం..

లోకేష్‌కు రూ.60 లక్షలు అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

విజయవాడ వరద బాధితుల సహాయార్థం చీమకుర్తి గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.60 లక్షల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు నాయకులు అందజేశారు. శుక్రవారం సాయంత్రం అమరావతిలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి విజయ్‌కుమార్‌తో కలిసి అసోసియేషన్ నాయకులు మంత్రి లోకేష్‌కు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అసోసియేషన్ నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా చలువాది బద్రీనాథ్ నారా లోకేష్‌కు మహాత్మా గాంధీ చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కే సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు చలువాది బదరీ నారాయణ, అసోసియేషన్ నాయకులు జూబ్లీ గ్రానైట్స్ అధినేత ఎల్ టి నన్వాని, వర్ధిని గ్రానైట్ అధినేత ఆర్పి రవి, ఆనంద్ గ్రానైట్స్ ప్రతినిధి కృష్ణ పాల్గొన్నారు.



రూ.60 లక్షలు అందజేస్తున్న దృశ్యం